## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి

బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణారెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

గన్నేరువరం, మార్చి 23: మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాడూరి వంశీ కృష్ణారెడ్డి ఆదివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట వద్ద ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యేలు

శనిగరం వద్ద కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి/ తిమ్మాపూర్, మార్చి 23 : కరీంనగర్ పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. శనిగరం వద్ద హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల సతీశ్‌కుమార్ 50 వాహనాలతో ఘన స్వాగతించారు. కేటీఆర్ కారు దిగగానే పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా 'సతీశ్ అన్న బాగున్నవా..' అంటూ కరచాలనం చేస్తూ కేటీఆర్ ఆప్యాయంగా పలుకరించారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి వెయ్యి మందికి పైగా నాయకులు సమావేశానికి వస్తున్నారని కేటీఆర్‌కు సతీశ్‌కుమార్ వివరించగా, ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్‌గేట్ వద్ద మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు ఘన స్వాగతం పలుకగా, అక్కడి నుంచి భారీ సంఖ్యలో కార్ల కాన్వాయ్‌తో కరీంనగర్ పయనమయ్యారు.

## జేఏసీ దీక్షకు కేటీఆర్ సంఘీభావం



విగ్రహాల ఆవిష్కరణ రిలేనిరాహారదీక్షకు సంఘీభావం తెలుపుతున్న కేటీఆర్, రసమయి బాలకిషన్, తదితరులు

తిమ్మాపూర్, మార్చి 23: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆవిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు కరీంనగర్ పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంఘీభావం తెలిపారు. దీక్షలో కొద్దిసేపు కూర్చుని జేఏసీ నాయకులతో మాట్లాడారు. మహనీయుల విగ్రహాలతో రాజకీయం చేయడం కాంగ్రెస్ నాయకులకే చెల్లిందన్నారు. ఈ అంశంపై తాను అసెంబ్లీలో మాట్లాడుతానన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఆర్టీసీ స్థలం అని అధికారులకు ఫిర్యాదు చేసి విగ్రహాల ఆవిష్కరణకు నోచుకోకుండా చేశారని, నేడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని.. విగ్రహాల ఆవిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా చేయకపోతే తామే చేస్తామని హెచ్చరించారు.

ప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుల్‌ను పరామర్శిస్తున్న కేటీఆర్, వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి

### కానిస్టేబుల్‌కు పరామర్శ

విద్యానగర్/ కొత్తపల్లి, మార్చి 23 : ప్రమాదంలో గాయపడి నగరంలోని రెనే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ పద్మజను బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి పరామర్శించారు. కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే, కానిస్టేబుల్ పద్మజను సీపీ గౌస్ ఆలం పరామర్శించారు. ఆమెకు అన్ని రకాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. సీపీ వెంట రూరల్ ఏసీపీ శుభమ్ ప్రకాశ్, సీఐలు బిల్లా కోటేశ్వర్, ప్రదీప్ కుమార్ ఉన్నారు.

### బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని పరిశీలించిన కేటీఆర్

కార్పొరేషన్, మార్చి 23 : కరీంనగర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుకు సూచించారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, నాయకుడు పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

కొత్తపల్లి, మార్చి 23 : కరీంనగర్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సమావేశ మందిరంలో ఎన్నుకున్నారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా బాబు శ్రీనివాస్ (జడ్పీహెచ్ఎస్, గంగాధర), కార్యదర్శిగా ఆడెపు శ్రీనివాస్ (జడ్పీహెచ్ఎస్, తాడికల్) ఎన్నికయ్యారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. కృష్ణమూర్తి గౌడ్ ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఎన్నికల పరిశీలకుడిగా చంద్రయ్య, ఎన్నికల అధికారిగా కడారి రవి వ్యవహరించారు.

వేదికపై మాట్లాతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల,ఎమ్మెల్సీ రమణ, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, బాల్క సుమన్, పార్టీ జిల్లాల అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, తోట ఆగయ్య

# కేటీఆర్‌కు ఘన స్వాగతం

- 'సీఎం.. సీఎం' అంటూ కార్యకర్తల నినాదాలు
- అభివాదం చేస్తూ ముందుకు సాగిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

వీ కన్వెన్షన్‌కు భారీగా తరలివచ్చిన ఉమ్మడి జిల్లా కార్యకర్తలు

కేటీఆర్‌ను సత్కరిస్తున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

కేటీఆర్‌తో కరచాలనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు



కేటీఆర్‌కు కేసీఆర్ చిత్రపటాన్ని బహూకరిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు

తిమ్మాపూర్, మార్చి 23: కరీంనగర్ పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అడుగడుగునా పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది. ముందుగా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ గేట్ వద్ద మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు ఆదివారం ఉదయం ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి కేటీఆర్ కార్ల కాన్వాయ్‌తో కరీంనగర్ పయనమయ్యారు. మార్గమధ్యలో తిమ్మాపూర్‌లోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్‌లో కొద్దిసేపు ఆగి కార్యకర్తలతో ముచ్చటించారు. మండలంలో పార్టీ పటిష్టంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నదని, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు. వరంగల్‌లో రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ వెంట మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మండలాధ్యక్షుడు రావుల రమేశ్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, ల్యాగల వీరారెడ్డి, నాయిని వెంకట్‌రెడ్డి, పాశం అశోక్‌రెడ్డి, పొన్నం అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, మార్చి 23: నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేటీఆర్‌కు ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, పుట్ట మధూకర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో కార్యకర్తలు ఉత్సాహంగా సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం కేటీఆర్ భారీ కాన్వాయ్‌తో రాంనగర్‌కు తరలివెళ్లారు. అక్కడి నుంచి భారీ బైక్‌లతో ర్యాలీగా వీ కన్వెన్షన్‌కు చేరుకోగానే, కార్యకర్తలు 'జై కేటీఆర్' అంటూ నినాదాలతో హోరెత్తించారు.

శంకరపట్నం: కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు తరలివెళ్లిన నాయకులు

చిగురుమామిడి: చిన్న ముల్కనూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సభకు తరలిన గులాబీ శ్రేణులు

శంకరపట్నం, మార్చి 23: కరీంనగర్‌లో నిర్వహించిన రజతోత్సవ సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ మండల నాయకులు తరలి వెళ్లారు. మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో ఉదయం రేణుకుంట టోల్‌గేట్ వద్దకు చేరుకున్నారు. కేటీఆర్ ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీగా తరలి వెళ్లారు.

గంగాధర, మార్చి 23: రజతోత్సవ సన్నాహక సమావేశానికి పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు మధురానగర్ చౌరస్తా నుంచి బయలుదేరారు. నాయకులు సాగి మహిపాల్‌రావు, వేముల దామోదర్, మడ్లపెల్లి గంగాధర్, ఎండీ నజీర్, రామిడి సురేందర్, శ్రీమల్ల మేఘరాజు, ముక్కెర మల్లేశం, వడ్లూరి ఆదిమల్లు, జోగు లక్ష్మీరాజం, తడిగొప్పుల రమేశ్, గడ్డం స్వామి, మామిడిపెల్లి అఖిల్ సమావేశానికి తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

గంగాధర: సమావేశంలో గంగాధర మండల నాయకులు

చిగురుమామిడి, మార్చి 23: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో 100 మందికి పైగా రెండు బస్సుల్లో కరీంనగర్‌కు తరలివెళ్లారు. ముందుగా చిన్న ముల్కనూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.

కరీంనగర్‌లో బైక్ ర్యాలీగా వస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు అనిల్, రవీందర్‌రెడ్డి నాయకులు

## ఎండవేడిని లెక్కచేయకుండా..



కేటీఆర్ ప్రసంగాన్ని తిలకిస్తున్న కార్యకర్తలు

కలెక్టరేట్, మార్చి 23 : నగర శివారులోని వీ కన్వెన్షన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశానికి వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. హాల్ సరిపోక పోవడంతో బయట కన్వెన్షన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల వద్ద కూర్చొన్నారు. ఎండ వేడిని, ఉక్కపోతను సైతం లెక్కచేయకుండా తమ నేత కేటీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు.

## రవాణా శాఖను ప్రక్షాళ న చేస్తాం: మంత్రి పొన్నం

తిమ్మాపూర్, మార్చి 23: రాష్ట్ర రవాణా శాఖను ప్రక్షాళన చేస్తామని, సాంకేతిక పరిజ్ఞానం ఏఐ వినియోగంతో సేవలందిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జువ్వాడి చొక్కారావు ట్రాఫిక్ అవగాహన పార్కును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రవాణా శాఖ కమిషన్ సురేంద్రమోహన్, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రారంభించారు. రూ.8 కోట్లతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అన్ని జిల్లాల్లో టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే జిల్లాకో ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కును నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జేటీసీ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్‌యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, జిల్లా రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం, ఆఫ్రిన్ సిద్దిఖీ, డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవీఐ రవికుమార్, ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### అన్ని మతాల పండుగలు ఘనంగా జరుపుతాం

కలెక్టరేట్/కొత్తపల్లి, మార్చి 23 : రాబోయే రోజుల్లో అన్ని మతాల పండుగలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని టీఎన్జీవోల ఫంక్షన్‌హాలులో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, ఇతర అధికారులతో పాటు టీఎన్జీవోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

### మరిన్ని ఎంపీ స్థానాలు పెంచాలి

తిమ్మాపూర్, మార్చి 23: దేశంలో పార్లమెంట్ స్థానాలు డీలిమిటేషన్ చేస్తే సౌత్ ఇండియాలో సీట్లు తగ్గుతాయని, అందరికీ సమన్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం తిమ్మాపూర్‌లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ భవన భూమి పూజ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు. డీఎంకే అధినేత స్టాలిన్‌తో దక్షిణ భారతదేశ ప్రజాప్రతినిధులు సమావేశమైతే బండి సంజయ్ అవగాహన లేకుండా కామెంట్ చేస్తున్నారని విమర్శించారు.

## ఆర్టీసీ బస్సుల్లో పోలీసుల తనిఖీలు

గంగాధర, మార్చి 23: మధురానగర్ చౌరస్తాలో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సుల్లో పోలీసులు తనిఖీలు చేయడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఆదివారం సాయంత్రం ఓ ఆర్టీసీ బస్సును వెంటాడుతూ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పోలీసు వాహనం మధురానగర్ చౌరస్తాకు వచ్చింది. చౌరస్తా వద్ద పోలీసు వాహనం బస్సును ఓవర్‌టేక్ చేసి అడ్డుగా పెట్టారు. డ్రైవర్ బస్సును నిలిపివేయడంతో పోలీస్ వాహనంలో నుంచి పోలీసులు, మహిళా సిబ్బంది దిగి బస్సులో తనిఖీలు చేశారు. దీంతో బస్సులో ఉన్న వారితో పాటు చౌరస్తాలో ఉన్న ప్రజలు కూడా ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందారు. దాదాపు అర గంట పాటు మధురానగర్ చౌరస్తాలో హైడ్రామా జరిగింది. కాగా తమ హక్కుల సాధన కోసం కమిషనర్ కార్యాలయం ముట్టడికి ఆశ కార్యకర్తల సంఘం నాయకులు బస్సులో హైదరాబాద్ వెళ్తున్నారన్న సమాచారంతో వారిని ముందస్తుగా అరెస్టు చేయడానికి పోలీసులు బస్సులో తనిఖీలు చేసినట్లు తెలుసుకున్న బస్సులోని వారు, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## హామీలు అమలు కాలేదని..

- ఇఫ్తార్ విందు బహిష్కరణ

శంకరపట్నం, మార్చి 23: రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున ఆదివారం రాత్రి మండలంలోని వంకాయగూడెం మాధవసాయి గార్డెన్‌లో ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందును ముస్లిం జేఏసీ, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు బహిష్కరించారు. ప్రస్తుత ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన హామీలు ఏవీ అమలు కాలేదని, అందుకే తాము బహిష్కరించినట్లు మానకొండూర్ నియోజకవర్గ ముస్లిం జేఏసీ కన్వీనర్ ఎండీ మొహినొద్దీన్ (రహీం) తెలిపారు. ఇఫ్తార్ విందు పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం అవుతున్నదని వ్యాఖ్యానించారు. శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోనందున ఇఫ్తార్ విందును బహిష్కరించినట్లు బీఆర్ఎస్ మైనారిటీ విభాగం మండలాధ్యక్షుడు సయ్యద్ అబ్జల్ తెలిపారు. వారు స్వయంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకున్నారు.

### విగ్రహాల ఆవిష్కరణ వినతికి

## మంత్రి కనికరించలే..!

తిమ్మాపూర్, మార్చి 23: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రెండేండ్ల కింద ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో కొద్దిరోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం రవాణా శాఖ కార్యాలయానికి వచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రం అందజేసే ప్రయత్నం చేయగా.. కార్యక్రమం పూర్తయ్యాక చూద్దాం అంటూ వారి వినతిని మంత్రి పొన్నం పక్కన పెట్టేశారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన కార్యక్రమం పూర్తయ్యే వరకు వేచి ఉన్న జేఏసీ కన్వీనర్లు, పలువురు దళిత సంఘ నాయకులు తిరిగి వినతిపత్రంతో వెళ్లగా.. అది మీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చూసుకుంటారని దాటవేసి కనీసం వినతిపత్రం కూడా తీసుకోలేదు. ఎమ్మెల్యే కవ్వంపల్లి వద్దకు వెళ్లగా ఆయన బలవంతంగా వినతిపత్రం తీసుకున్నారు. దీంతో ప్రభుత్వంలో కీలకంగా ఉన్నవారు ఇలా వ్యవహరించడమేమిటని జేఏసీ నాయకులు వాపోయారు.

## దేశానికే తలమానికం కేడీసీసీ బ్యాంక్

విద్యానగర్, మార్చి 23: దేశానికే తలమానికంగా ఉన్న కేడీసీసీ బ్యాంక్ పనితీరును రాష్ట్రమంతా పాటించేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్, రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ కే సురేంద్ర మోహన్ పిలుపునిచ్చారు. యూఎన్‌వో ప్రకటించిన 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం ప్రాధాన్యతపై విస్తృత ప్రచారం కల్పించడంలో భాగంగా ఆదివారం కేడీసీసీ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రజలకు నగదు రహిత లావాదేవీల నిర్వహణ, బ్యాంక్ సేవలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. అంతకు ముందు నుస్తులాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని, కరీంనగర్ డెయిరీని సందర్శించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జి. శ్రీనివాసరావు, కేడీసీసీ బ్యాంక్ సీఈవో సత్యనారాయణరావు, ఉమ్మడి జిల్లా సహకార అధికారులు ఎస్. రామానుజాచార్యులు, సి. శ్రీమాల, మనోజ్‌కుమార్, రామకృష్ణ, సహకార, మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్ అధికారులు, బ్యాంక్ జనరల్ మేనేజర్లు, సీనియర్ అధికారులు, బ్రాంచ్ మేనేజర్లు, సహకార సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

తిమ్మాపూర్ రూరల్, మార్చి 23: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని శ్రీ చైతన్య విద్యసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి సూచించారు. శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం స్పోర్ట్స్ మీట్ 2025 ముగింపు కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లుతో కలిసి జ్యోతి ప్రజల చేసి ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు, క్రీడాకారులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో సైన్సెస్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్, డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 120 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

వీణవంక, మార్చి 23: రెడ్డిపల్లి గ్రామం వద్ద కరీంనగర్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 120 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. డీసీఎం వ్యాన్‌ను సీజ్ చేసి, డ్రైవర్ గద్దల రవివర్మ, తాడెం రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

గంగాధర, మార్చి 23: రానున్న వేసవి కాలం సందర్భంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశించారు. ఆదివారం గంగాధర మండల పరిషత్ సమావేశ మందిరంలో చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు.

## రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గం

కలెక్టరేట్, మార్చి 23 : రేషన్ డీలర్ల సంఘం నగర నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రొడ్డ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, పలువురు సభ్యులను కార్యవర్గ ప్రతినిధులుగా ప్రకటించారు. సీనియర్ డీలర్ కూర ధర్మరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి నగర రేషన్ డీలర్లు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

తెలంగాణచౌక్, మార్చి23: నగర ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేపడుతామని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డు చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన సీపీఐ మారుతీ నగర శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, మారుతీ నగర వాసుల సమస్యల పరిష్కారంలో నగర పాలక సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. కాలనీలో మంచినీటి సరఫరా, పారిశుధ్యం, పేరుకుపోయి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నగర పాలక సంస్థ అధికారులు సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైడిపల్లి రాజు, శంకర్, రమేశ్, స్వామి, సతీశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-330667-All

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

EAPCET (Demo on 24-3-2025)
POLYCET (Demo on 6-4-2025)
Advance 10th :Maths, Physical Science, Biology (State & CBSE Classes Starts From 25-4-2025 )
6th to 9th IIT Foundation
I to V Class : Foundation Course (Classes starts From 25-4-2025)
VARSHINI TUTIONS
Opp: Srikanth Dental Hospital Kalyannagar, Godavarikhani.
Cell: 9866117748

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డ